1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 1 February 2025 PAGES : 8 PRICE : 5/-




## అభివృద్ధిలో ప్రకాశించని....

# ప్రకాశం




**55 వసంతాలు పూర్తి చేసుకొని**
**56వ వసంతంలోకి అడుగిడుతున్న జిల్లా**

- పూర్తి స్థాయిలో అభివృద్ధిలో జిల్లా వెనకంజ
- పాలకులు మారుతున్నా
- జిల్లా అభివృద్ధిలో మాత్రం వెనుకబాటు తనమే
- కనిగిరి నిమ్జ్, విమానాశ్రయం, కోస్టర్ కారిడర్,
- బకింగ్ హామ్ కెనాల్ ఆధునీకరణ వంటివి ఎక్కడ
- నగరాల్లో మూడు రోజులకు ఒక సారి మంచినీటి సరఫరా





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 1)

బ్రిటిష్ దొరలను సైతం గడగడ లాడించిన ప్రకాశం పంతులు పేరిట ఏర్పడ్డ ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాత్రం ప్రకాశించడం లేదు. జిల్లా ఆవిర్భవించి ఈ నెల 2వ తేది నాటికి 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని 56వ వసంతంలోకి అడుగుపెట్టింది. 55 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి జిల్లా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది. ప్రధానంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో ఘోరంగా విఫలం చెందారు. జిల్లాలో పోర్టుకాని, విమానాశ్రమం కానీ లేని పరిస్థితి. జిల్లాలో కోస్తా తీరప్రాంతం విస్తారంగా ఉన్నప్పటికీ పాలకులు మాత్రం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందుతున్నారు. మొత్తం మీద అభివృద్ధిలో ప్రకాశం జిల్లా ప్రకాశించడం లేదు.

**బ్రిటిష్ దొరలను సైతం**


బ్రిటిష్ దొరలను సైతం గడగడలాడించిన ప్రకాశం పంతులు పేరు మీద ఏర్పడ్డ ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాత్రం ప్రకాశించడం లేదు. పాలకులు వస్తున్నారు. పోతున్నారు తప్ప జిల్లా సమాగ్రాభివృద్ధి మాత్రం దృష్టి సారించటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ప్రజాకర్షక పథకాలకే పాలకులు చర్యలు చేపడుతున్నారు తప్ప జిల్లా పూర్తి స్థాయి అభివృద్ధికి పూర్తి స్థాయిలో ప్రణాళికలు ఏర్పచడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం ఈ నెల 2వ తేదిన జరగనుంది. ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని 56వ వసంతంలోకి అడుగుపెడుతుంది. జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా మేరునగధీరుడు, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు పేరు మీద జిల్లా ఆవిర్భవమైంది. వెనుకబడ్డ నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల్లోని ప్రాంతాలను కలుపుతూ ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు. కానీ అభివృద్ధిలో మాత్రం ఆమడదూరంలో ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జిల్లా సమాగ్రాభివృద్ధికి**

ప్రధానంగా జిల్లా సమాగ్రాభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు గోరంగా వైఫల్యం చెందుతున్నారు. జిల్లాలో వనరులు అపారంగా ఉన్నప్పటికి ఆ వనరులను సద్వినియోగం చేయటంలో పాలకులు మొద్దు నిద్ర పోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా జిల్లాకు ఒక్క భారీ పరిశ్రమ కూడా లేకపోవడంతో నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలసబాట పడుతున్నారు. దీంతో జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోతుంది. అదే విధంగా వైద్య పరంగా కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో నగరవాసులకు మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నరంటే జిల్లా అభివృద్ధి ఏ మేరకు జరిగిందో పాలకులకే తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 102 కిలో - మిగతా2లో

## నా మాట నమ్మిన వాళ్లు

# బాగుపడ్డారు



- అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి

**అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్ర బాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ - మిగతా3లో

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్

- పవన్ కల్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్






## సంక్షేమానికే

# పెద్దపీట

*పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివద్ధే లక్ష్యంగా కేంద్రం 2025-26 బడ్జెట్‌ను పార్లమెంటు ముందు ఉంచింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది.*



### పేదలు, యువత, అన్నదాతలే టార్గెట్

### రూ. 50,65,345 కోట్లలో కేంద్ర బడ్జెట్

“

**మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుంది**

కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల్లోపు వార్షిక ఆదాయస్తులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2025–26ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్, సంస్కరణల బడ్జెట్ అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రతీ భారతీయుడి కలలను నెరవేర్చే ఈ పద్దు.. 140 కోట్లమంది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతీసారి బడ్జెట్ ప్రభుత్వ కోషాగారాన్ని నింపడంపై దృష్టిసారిస్తే.. ఈసారి పద్దు మాత్రం ప్రజల జేబులను నింపడానికి, తద్వారా వారి పొదుపును పెంచడానికి ఉద్దేశించిందని మోదీ వివరించారు.

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

- వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం
- పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నాం
- చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం

2

# అభివృద్ధిలో ప్రకాశించని....ప్రకాశం

-మొదటిపేజీ తరువాయి

మీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలు సముద్రతీరాన్ని వినియోగించుకొని పర్యటపరంగా అభివృద్ధి పరిచారు. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యటక రంగం పూర్తిగా పడకేసింది. దీంతో పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు పరుగులు తీస్తున్నారు. అదే విధంగా జిల్లాకు ఎయిర్ పోర్టు కావాలని గతంలో పాలకులు ప్రకటించడం జరిగింది. ప్రకాశం జిల్లాలోని బీరంగుంట, దొనకొండ వద్ద ఏయిర్ పోర్టులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికి అటకెక్కాయి. దీంతో జిల్లా వాసులు ఇతర జిల్లాల విమానాశ్రయం వద్దకు వెళ్లి ఇతర విదేశాలకు, రాష్ట్రలకు వెళ్తున్న నెలకొన్నాయి.

### కోస్టల్ క్యారిడార్ లేకపోవడంతో

కోస్టల్ క్యారిడార్ కూడా లేకపోవడంతో కోస్తా తీర ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనిగిరి వద్ద నిమ్జ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నప్పటికి ఆచరణలో సాధ్యం కాలేదు. దీంతో వెనుకబడ్డ కనిగిరి డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదు. ఓడరేవు, నిజాంపట్నం ఇండస్ట్రీయల్ క్యారిడర్ ఏర్పాటుకు కూడా కలగానే మిగిలింది. వాన్‌పిక్ ఏర్పాటు అయితే కోస్తాతీర ప్రాంతం పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రకటించారు. కానీ వాన్‌పిక్ అయోమయంగా నెలకొంది. వాన్‌పిక్‌కు భూసేకరణ కూడా జరిగింది. కాగా బకింగ్ హామ్ కెనల్ ఆధునీకరణ పనులు కూడా జరగకపోవడంతో జలరవాణాకు బ్రేకులు పడ్డాయి. అదే విధంగా దొనకొండ ఇండస్ట్రీయల్ క్యారిడర్, చందవరం బౌద్ధ స్థూపం, చినగంజాం వద్ద ఆధునీకరణ జరగకపోవడంతో పర్యాటక పరంగా అభివృద్ధి చెందలేదు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి వరప్రసాదినైవ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పటికి నీరు రైతులకు అందని పరిస్థితి. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పటికి మెయింటనెన్స్ లేక ప్రాజెక్టు గేట్లు సైతం కొట్టుకుపోవడం జరిగింది. మొత్తం మీద జిల్లా సమాగ్రాభివృద్ధి జరగకపోవడంతో ప్రజలు అన్ని విధాల ఆందోళన చెందుతున్నారు.

### అభివృద్ధిలో ఎక్కడున్నాం..

ప్రకాశం జిల్లా ఏర్పాటై 56 ఏళ్లు అయ్యింది. పేరులోనే ప్రకాశం తప్ప ప్రజల జీవితాల్లో కనిపించడం లేదు. ఈ 55 ఏళ్లలో ఎక్కడున్నామంటే అక్కడే ఉన్నామన్నది వాస్తవం. కాలానుగుణంగా వచ్చిన మార్పులతో జరిగిన అభివృద్ధి తప్ప జిల్లాలో ఉన్న సహజవనరుల ఆధారంగా నైతే ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. అందుకు కారణం సమగ్రాభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయకపోవడమే. రాజకీయ పథకాలు తప్ప సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు లేవు. ఓట్ల కోసం ప్రణాళికలు తప్ప, జనం బాధలు తీర్చేందుకు దారులు లేవు. కనీసం దాహార్తిని కూడా తీర్చలేని స్థితిలో పాలకులున్నారు. ఎవరూ జిల్లా అభివృద్ధి పై ఆశించిన స్థాయిలో దృష్టి పెట్టలేదు. కనీసం రాష్ట్ర విభజన తరుణంలో వెనుకబడిన జిల్లాగా గుర్తించేలా కూడా చర్యలు తీసుకోలేదు. అలా జరిగినా కొన్ని నిధులు వచ్చి ఎంతో కొంత కొన్ని రంగాల్లో చర్యలు కనిపించేవి. ఆనాడు మూడు జిల్లాల్లో నుంచి వెనుకబడిన ప్రాంతాలను వేరుచేసి ఏర్పాటు చేసిన జిల్లాను పట్టించుకున్న దాఖలాల్లేవు. ప్రజల పోరాటాల ఫలితంగా అనివార్యంగా చేపట్టిన ప్రాజెక్టులన్నీ పెండింగులోనే ఉన్నాయి. వాటి ఫలాలు కూడా అందడం లేదు. ఇప్పటికీ అనేక సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. పరిష్కారాలకు మార్గం కనిపించడం లేదు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను కూడా ఆచరణలో అమలు చేయడం లేదు. జిల్లాలో ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు పూర్తిగా లేవు. ప్రజానీకానికి తాగునీరు లేదు. ఇప్పటికీ పశ్చిమాన ట్యాంకర్లతోనే తాగునీటిని అందిస్తున్నారు. ఇంటింటికీ కుళాయి ఎండమావిగానే మారింది. కనిగిరి నియోజకవర్గంలో పలు మండలాల్లో ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల్లో ఇప్పటికీ కిడ్నీ వ్యాధుల బారినపడి ప్రజలు ప్రాణాలు వదులుతున్నారు. తాగునీరు మాత్రం వారికి అందించలేని దైన్యం కొనసాగుతోంది.

### వ్యవసాయ రంగం తీరు ఇదే

వ్యవసాయ రంగం అదే తీరున ఉంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేవు. పొగాకు, శనగ, పత్తి, మిరప వంటి వాణిజ్య పంటలు బాగా పండుతున్నా వాటిని సాగు చేసే రైతులు మాత్రం అప్పుల్లో కూరుకుపోతున్నారు. రైతుల ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటు కానందున రైతులు పొలాలు వదిలేస్తున్నారు. వ్యవసాయ కూలీలు వాటిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వారి పరిస్థితీ అధ్వానంగానే మారింది. ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేవు. సాగునీటి విషయానికి వస్తే జిల్లాలో 16 లక్షల ఎకరాల్లో సాగుకు అనుకూలమైన భూమి ఉన్నా కేవలం 5 లక్షల ఎకరాల్లోనే ఖరీఫ్ లేదా రబీ సీజన్‌లో సాగులో ఉంటుంది. మిగతా సాగర్ ఆయకట్టులో ఉన్న భూమికి సాగునీరు సక్రమంగా అందడం లేదు. 70 వేల ఎకరాలు చివరి భూముల ఖాతాల్లో పడి నీరందడం లేదు. ఇతర మెట్టపంటలు సాగు చేసుకుంటున్నారు.

### ఉపాధి విషయానికి వస్తే

ఉపాధి విషయానికి వస్తే జిల్లాలో కనిగిరి, దొనకొండ వద్ద ప్రతిపాదించిన పరిశ్రమలు కూడా రాలేదు. కేవలం గ్రానైట్ రంగమే ఉపాధికి అవకాశం ఉన్నా స్థానిక కూలీలు కేవలం 20 శాతమే ఉన్నారు. ఇతర రాష్ట్రాల కార్మికులే ఇక్కడ పనిచేస్తారు. పాలిషింగ్ యూనిట్లు రెండు వేలకు పైగా ఉన్నా వివిధ కారణాలతో సంక్షోభంలో ఉన్నవే మూడొంతులున్నాయి. ఇంకా ఆక్వా, పొగాకు, పండ్లతోటల ద్వారా కొంత ఉపాధి ఉంది. ఈ రంగాల్లోనూ నిస్తేజం ఉంది. గ్రామాల్లో ఉపాధి లేక పశ్చిమాన అనేక ప్రాంతాల నుంచి హైదరాబాద్, బెంగుళూరుకు వలసలు పోతూనే ఉన్నారు. అనేక గ్రామాల్లో జనం లేని పరిస్థితి కనిపిస్తుంది. చదువుకున్న యువకులకు ఇక్కడ ఉపాధి లేదు. ఇంజనీరింగ్ కాలేజీలు సంక్షోభంలో పడ్డాయి. ఇతర రాష్ట్రాలు, పట్టణాలకు ఏదో చిన్నచిన్న ఉద్యోగాలు చూసుకొని పోతున్నారు. పండ్ల తోటల నుంచి జ్యూస్ పరిశ్రమలకు, సుబాబుల్ జామాయిల్‌తో పేపరు పరిశ్రమలకు, పత్తి వల్ల జిన్నింగ్, ఆక్వా రంగం నుంచి కొన్ని ప్రాసెసింగ్ యూనిట్లు, పొగాకు సజావుగా ఉంటే ప్రాసెసింగు యూనిట్లు పెట్టడానికి వీలుంది. ఎగుమతులకు అవకాశాలున్నాయి. ఇక సామాజికవర్గాల విషయానికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి అధ్వాన్నంగానే మారింది. సంక్షేమ పథకాల కోసం ఎదురుచూసే పరిస్థితి. వృత్తుల నుంచి కొందరు బయటపడ్డారు. ఆధునిక పనిముట్లతో పనులు చేసుకుంటున్నారు. వారికి చేయూత లేదు. అభివృద్ధి కోసం ఏర్పాటైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్లు నిర్వీర్యమయ్యాయి. ఈ వర్గాలకు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం వేసవిలో ఊరటగా ఉంది. ఇంకా సముద్రతీరంలో ఉన్న మత్స్యకారుల జీవితాలు అదే స్థితిలో ఉన్నాయి. రామాయ పట్నం పోర్టు ఎట్టకేలకు చేపట్టారు. కొత్తపట్నం, చీరాల ప్రాంతాల్లో ఓడరేవులకు అవకాశాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారని ఆశిద్దాం.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు


-మొదటిపేజీ తరువాయి

ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది.

భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

### లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం



తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

### సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

### హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది


ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

## ఫిబ్రవరి 5న ఫీజు పోరు

**గుంటూరు :** కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న 'ఫీజు పోరు' పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు' అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు' అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్..

-మొదటిపేజీ తరువాయి



మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని చెప్పుకొచ్చారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని వివరించారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించిందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుందని.. 2019-24 మధ్య రాష్ట్రం పాలన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని ఎదుర్కొందన్నారు. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## వారిపై పోస్టులు పెట్టారో జాగ్రత్త..

శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో బాలికను ఒక వ్యక్తి కొడితే గ్యాంగ్ రేప్ అని వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారం చేశారన్నారు. నిన్న శ్రీకాకుళం జిల్లాలో బాలిక ఇష్యూకు సంబంధించి నిందితుడిని 24 గంటల్లో పట్టుకున్నామన్నారు. మాజీ మంత్రి ధర్మాన , మరికొందరు వైసీపీ నేతలు బాలిక ఇంటికి వెళ్లి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబం అత్యాచారం జరగలేదని ఫిర్యాదు ఇచ్చినా కావాలనే వైసీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారన్నారు. ఎవరైనా సరే నిందితులను 24 గంటల్లో పట్టుకుంటున్నామన్నారు. మహిళలతో గంట, అరగంట అన్నవారు వైసీపీలో మంత్రులు అయ్యారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలు సోషల్ మీడియాలో మహిళలపై తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం మీద బురదజల్లే క్రమంలో వైసీపీ నేతలు ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. నిజం తెలుసుకోకుండా ట్విట్టర్, సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడితే వెంటనే అరెస్టులు ఉంటాయని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరికలు చేశారు. కాగా.. శ్రీకాకుళంలో బీఎస్సీ విద్యార్థినిపై దాడి తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లాకు చెందిన యువతి శ్రీకాకుళం ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఇంటర్న్‌షిప్ చేస్తున్న యువతి కళాశాలకు వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉంటోంది. ఈ క్రమంలో నిన్న పుస్తకాల కోసం బయటకు వెళ్లిన విద్యార్థిని రాత్రి సమయంలో హాస్టల్ సమీపంలోని అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని తోటి విద్యార్థినులు గుర్తించి హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని శరీరంపై గాయాలు ఉండటంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే విద్యార్థినిపై అత్యాచారం జరిగినట్లు ఆధారాలు ఏమీ లేవని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే విద్యార్థినిపై దాడికి సంబంధించి మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు ఆరా తీశారు. బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీని ఆదేశించారు.

## జగన్ ప్రజల్లోకి వస్తారు...

రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత జగన్ దని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. కరోనా సమయంలో చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ లోని ఇంటికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

## ఇక అంతా ఆయనేనా

**ఒంగోలు :** వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమతం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పింఛన్ డబ్బుతో పరార్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇంచార్జి, ఫిబ్రవరి 1)

మార్కాపురం మున్సిపల్ వార్డు సదుపాయాల కార్యదర్శి పాలడుగు వెంకటేశ్వర్లు పింఛన్ డబ్బుతో పరారయ్యాడు. శుక్రవారం పింఛన్ డబ్బులు రూ.2.66 లక్షలు తీసుకున్న కార్యదర్శి శనివారం మధ్యాహ్నం వరకు కూడా పింఛన్లు పంచడానికి డబ్బు తీసుకు రాలేదు. దీంతో అతనికి ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందన లేకపోవడంతో మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు ఫిర్యాదు చేశారు. పింఛన్ డబ్బులను ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో పెట్టినట్లు సమాచారం. గతంలో కూడా ఆన్‌లైన్ బెట్టింగులకు డబ్బులు పెట్టినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ముప్పవరం గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీలో మంత్రి గొట్టిపాటి
- పింఛన్ల విషయంలో జగన్‌రెడ్డి పెన్షనర్లను మోసం చేశారు
- రూ.వెయ్యి పెంచేందుకు జగన్‌రెడ్డికి నాలుగేళ్ల పట్టింది
- అధికారంలోకి వచ్చాక ఒక్క సంతకంతో చంద్రబాబు నాయుడు రూ.వెయ్యి పెంచారు
- దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 1)

బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జె.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక న్యాయం అంటూ సామాజిక పెన్షన్లలోనూ లబ్ధిదారులను జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు పింఛను వెయ్యి రూపాయిలు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారని అన్నారు. వెయ్యి రూపాయిలు పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని అదే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కేవలం ఒక్క సంతకంతోనే రూ. వెయ్యి పెంచారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పింఛన్లను

4

# గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మీనోత్సవం

- మీనోత్సవంలో పాల్గొన్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- గుండ్లకమ్మలో 20 లక్షల చేపపిల్లలను విడిచిపెట్టిన మంత్రులు
- గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసింది
- ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారు
- కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోంది
- కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి

4



# షణ్ముఖ వెలుగు దినదినాభివృద్ధి చెందాలి

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 1)

షణ్ముఖ వెలుగు దిన పత్రిక దినదినాభివృద్ధి చెందాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. షణ్ముఖ వెలుగు దినపత్రిక కందుకూరు నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిరంతరం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు రావడంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. పత్రిక పేరుకు తగినట్లుగానే పేద ప్రజల కష్టాలు తీర్చి వారిని వెలుగులోకి తీసుకు వస్తుందన్నారు. అదే విధంగా అక్రమాలకు పాల్పడే అధికారుల పట్ల సింహస్వప్నంలా సమగ్ర సమాచారంతో వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావడంలో షణ్ముఖ వెలుగు దిన పత్రిక యాజమాన్యం బాగా పని చేస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధి లా పని చేస్తూ మరింత అభివృద్ధి సాధించాలని (తరువాయి 4లో...)



# పశ్చిమ ప్రాంత అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 1)


పారిశ్రామికంగా ప్రకాశం జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి శనివారం రాచర్ల మండలం యడవల్లిలో లెదర్ పార్కుకు ఆయన భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఒంగోలు నంద్యాల రహదారి నుంచి ఈ ప్రాజెక్ట్ వరకు రూ.70 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డుకు కూడా శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు ఈ ఫుట్ వేర్ పరిశ్రమ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పరిశ్రమలను స్థాపించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందన్నారు. అందుకు అనుగుణంగా ఇప్పటివరకు రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చినట్లు చెప్పారు. పునరుత్పాదన విద్యుత్ ప్రాజెక్టును కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కందుకూరు, రామయపట్నం ప్రాంతాలలో రిఫైనరీ ప్రాజెక్ట్ లను కూడా ప్రారంభించిందన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 4 లక్షల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కు, లిడ్ క్యాప్ కు పూర్వ వైభవం తీసురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు. ఈ పరిశ్రమల స్థాపనకు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు కృషి అభినందనీయమన్నారు. లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు స్థాపించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మెన్ మాట్లడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఈరోజు లెదర్ పార్క్ ను ఇక్కడ ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఈ పరిశ్రమ నిర్మాణానికి రూ.5.75 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ లెదర్ పార్క్ నిర్మాణానికి 25 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు ఆయన

(తరువాయి 4లో...)

# అభివృద్ధిలో ప్రకాశించని....ప్రకాశం

55 వసంతాలు పూర్తి చేసుకొని 56వ వసంతంలోకి అడుగిడుతున్న జిల్లా
జిల్లా అవతరణ వేడుకల్లో భాగంగా విద్యుత్ కాంతులతో ప్రకాశం భవనం

(పూర్తి కథనం...మెయిన్ పేజీలో....)





# అర్హులందరికీ ప్రతి నెలా ఒకటో తేదీ పెన్షన్‌లు పంపిణీ

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఫిబ్రవరి 1)

పేదల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో అర్హులందరికీ ఠంచనుగా ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ లను చిత్తశుద్ధితో అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. శనివారం ఉదయం బేస్తవారిపేట మండలం చినఓబునేనిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి వాటిని పంపిణీ చేసారు. గడపగడపకూ వెళ్లి లబ్ధిదారుల చేతికి నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్ లను అందిచడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద మొత్తంలో మన రాష్ట్రంలోనే పెన్షన్ లు ఇస్తున్నామన్నారు. భర్త చనిపోయిన వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నామన్నారు. ఈ గ్రామంలో కూడా ఇద్దరికి మంజూరు చేశామన్నారు. వలస వెళ్ళిన వారు మూడు నెలలకు ఒకసారి పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని మంత్రి చెప్పారు. దూర ప్రాంతంలో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులు పెన్షన్ ల కోసం ప్రత్యేకంగా వారి స్వంత ఊరికి రావలసిన అవసరం లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి వివరించారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధికి, పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే వివిధ రకాల సేవలు, పత్రాల కోసం వాట్సాప్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి, మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కంభం నుంచి ఒంగోలుకు నాలుగు వరుసల రహదారిపై (తరువాయి 4లో...)

# గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మీనోత్సవం







**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 1)**

గుండ్లకమ్మ రిజర్వాయర్ దగ్గర ఏపీ ప్రభుత్వం మీనోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరువురు మంత్రులు చేపపిల్లలను వదిలి పెట్టారు. మొత్తంగా గుండ్లకమ్మ రిజర్వాయర్ లో 20 లక్షలకు పైగా చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈ క్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుపై ఆధారపడి చాలా మంది ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లు విరగగొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. పది కోట్లు ఖర్చుతో గేట్లను అమర్చుతోందని పేర్కొన్నారు. అతి త్వరలోనే గుండ్లకమ్మ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. తుంగభద్ర వరదల సమయంలో చంద్రబాబు నాయడు చేపట్టిన చర్యలు చరిత్రలో మిగిలిపోతాయని కొనియాడారు. అటు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర విషయంలో చేతులెత్తేసినా కానీ మన మంత్రులు రామానాయుడు, పయ్యావుల కేశవ్ యుద్ధప్రాతిపదికన నిపుణుడు కన్నయ్యతో కలిసి వెళ్లి గేట్లు బిగించి కర్నూలు రైతాంగాన్ని కాపాడారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పులిచింతల గేట్లు కొట్టుకుపోతే, అన్నమయ్య ప్రాజెక్టే ఏకంగా కొట్టుకుపోయిందని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణను వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాలికొదిలేసిందన్నారు. 7 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రజా సంక్షేమం కోసం తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 7 నెలల్లోనే మా ప్రభుత్వం సీసీ రోడ్లు, గుంతలు పూడ్చడం, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కానీ వైసీపీ నాయకులు కావాలని కూటమి ప్రభుత్వం పై విషం చల్లుతున్నారని ఆరోపించారు. తమ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు జవాబుదారీతనంతో అభివృద్ధిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మరో మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్ల మరమ్మత్తులకు, గ్రీసుకు డబ్బులివ్వలేదని మంత్రి స్వామి ఆరోపించారు. దీంతో గేట్లు కొట్టుకుపోయి, అపార నష్టం జరిగిందని అన్నారు. మా నాయకుడు ప్రతిపక్షంలో ఉండి గేట్ల వద్దకు వెళ్తుంటే హడావుడి చేసి గేట్లు వద్దకు రానీయలేదని పేర్కొన్నారు. దీంతో మళ్లీ ఇంకో గేటు కొట్టుకుపోయిందని చెప్పారు. ఇలా గేట్లు కొట్టుకపోయి తీవ్ర నష్టం వాటిల్లింది చెప్పారు. గేట్లు కొట్టుకుపోవడం కారణంగా లక్షలాది మత్స్య సంపద కొట్టుకపోయింది. నీరు వృధాగా వెళ్లిపోవడంతో రైతుల పొలాలు ఎండిపోయాయి. అప్పుడు రైతులది అరణ్య రోదన అయింది. మత్స్యకారుల్లో ఎక్కువ భాగం గిరిజనులే ఉన్నారు. వారు తాము తీవ్రంగా నష్టపోయామని గగ్గోలు పెడితే వారిని కూడా ఆనాడు చులకనగా చూశారు. పోలవరాన్ని అటకెక్కించారు. మేము వచ్చాక పనులు మొదలుపెట్టాం. ఎన్టీయే ప్రభుత్వంలో కొట్టుకుపోయిన గేట్లకు మరమ్మత్తులు చేయడం జరిగింది. అందుకు నిధులు విడుదల చేయడం జరిగింది. విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవి, నేను, జిల్లా అధికారలందరం కూడా ఈ ప్రాంత ప్రజలకు ప్రాజెక్టు ద్వారా మళ్లీ నీరు వదిలాము. 20 లక్షల 65 వేల చేప పిల్లల్ని రిజర్వాయర్ లో వదిలాము. రెండు నెలల క్రితం ఈ ప్రణాళిక రచించినప్పటికి లేట్ అయింది. నాన్ వెజ్ తినేవారికి ఇక్కడి ఫిష్ మంచి ఆహారం. ప్రజలు ఈ ప్రభుత్వపు చిత్తశుద్ధిని గమనించాలి. 7 నెలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వ్యవసాయానికి నీరు వదిలి ఆదుకుంటున్నాం. భవిష్యత్తులో ఈ రిజర్వాయర్ సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి వాసులకు ప్రధాన వనరులు. వైసీపీ హయాంలో అన్నమయ్య గేట్లు కొట్టుకపోయి ప్రాణ నష్టం జరిగింది. తుంగభద్ర గేట్ల సమస్యపై మన ప్రభుత్వం కేబినెట్ లో గ్రూప్ డిస్కషన్ నడిచింది. మంత్రులను పంపడం జరిగింది. గేట్ల నిపుణులు కన్నయ్యను తీసుకొచ్చి నీళ్లు వృధా కాకుండా కాపాడాము. వైసీపీ ప్రభుత్వం కన్నయ్యను కన్నాలేసే అయ్య అంది. మేం కన్నయ్యను అడ్వయిజరీ కమిటీలో పెట్టుకున్నాం. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాపాడుతుంది. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి" అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




కచ్చితంగా ఒకటో తారీఖనే పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. దేశంలోని మరే ఏ ప్రభుత్వం చేయని విధంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇచ్చి వారి జీవితాల్లో ప్రభుత్వం భరోసా నిపుతోందని అన్నారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం.**

పెన్షన్ల పంపిణీ అనంతరం ముప్పవరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లికురవ మండలంలోని పలువురు దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా అందజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి వివరించారు. వినతులను పూర్తిగా పరిశీలించి అర్జీదారులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

# షణ్ముఖ వెలుగు దినదినాభివృద్ధి చెందాలి

మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఉలవపాడు ప్రతినిధి నారాయణ, ఉలవపాడు మండల, పట్టణ టిడిపి నాయకులు రాచగల్లు శివయ్య, ఎమ్ శ్రీహరి, ఎ రమేష్, సిహెచ్ సింగయ్య, కృష్ణాపురం టిడిపి నాయకులు చక్రవర్తుల విజయ్ కుమార్, మందాడి వినోద్, యు కృష్ణ, కె పోతురాజు, భీమవరం టిడిపి నాయకులు జె రవి బాబు, జీవి చలపతిరావు, కె వెంకటరామరాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రతి నెలా ఒకటో తేదీ పెన్షన్‌లు పంపిణీ





ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్ లను తమ ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వీటిని అందిస్తుండడం పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అదే విషయాన్ని నేరుగా తనతో పాటు మంత్రి బాలవీరాంజనేయ స్వామికి కూడా ప్రజలు చెప్పినట్లు తెలిపారు. పెంచిన పెన్షన్ ను ఇంటి వద్దకే వచ్చి ఇస్తుండడంపై దివ్యాంగుడైన పోలు వెంకట స్వామి తన ట్రై సైకిల్ పై వచ్చి ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట డీఆర్‌డీఏ పీడీ రవి కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఎంపీడీవో రంగనాయకులు, తాహసీల్దార్ జితేంద్ర, సర్పంచ్ శ్రీనీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని వినాయకుని గుడిలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు చేశారు.






# పశ్చిమ ప్రాంత అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి







చెప్పారు. దీని ద్వారా ఇతర అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడకు వచ్చే అవకాశం ఉందని మాణిక్యాల రావు చెప్పారు. ప్రభుత్వం కోరితే పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖలకు ఇక్కడి నుంచే బూట్లు, ఇతర లెదర్ వస్తువులు అందించేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం అభివృద్ధే లక్ష్యంగా జిల్లాలో మొట్టమెదటిగా గిద్దలూరు నియోజకవర్గంలో ఈ పరిశ్రమను, దానికి అవసమైన రోడ్డును మంజూరు చేయించి ప్రారంభించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. చర్మకారులు, ఎస్సీ,ఎస్టీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో తోళ్ళను సుద్ధి చేసే యూనిట్‌ను కూడా ఇక్కడ స్థాపించి వారి అభివృద్ధికి మరింత తోట్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవి కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. ఈ. ఈ. పి. భాస్కర బాబు. ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి, తాహసీల్దార్ ఎం ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యధావిధిగా మనం - మన గ్రంథాలయం కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)**

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు 01.02.2025న ప్రతి నెలా మొదటి శనివారం జరిగే మనం - మన గ్రంథాలయం కార్యక్రమం ఈ నెల మొదటి శనివారంన యధావిధిగా ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయ సిబ్బంది సహకారంతో గ్రంథాలయంలోని పత్రిక విభాగం, పుస్తక విభాగం, రెఫరెన్స్ విభాగం, పుస్తకాలు, ర్యాంకులు శుభ్రం చేసి పుస్తకాలను నీటుగా అమర్చటం జరిగింది. ఈ సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రంథాలయాలను పరిశుభ్రంగా ఉంచటం, పుస్తకాలను క్రమ బద్ధికరించటం, సామాజిక సేవ భావం గలవారిని గ్రంథాలయ అభివృద్ధిలో భాగం చేయటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, పి ఇమ్మానుయేలు, యం శివ కుమారి, సుదర్శి అనిల్ బాబు పాల్గొన్నారు.





# టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే రథసప్తమి వేడుకలకు ఆహ్వానం

## ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)**

తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నిర్వహించే నథసప్తమి వేడుకలకు వ్యాఖ్యాతగా తనకు ఆహ్వానం అందినట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. 4వ తేది మంగళవారం తిరుపతిలోని గోవిందరాజ స్వామికి జరిగే ఏడు వాహన సేవలలో మూడు వాహనసేవలకు వ్యాఖ్యాతగా అవకాశం లభించిందని అన్నారు. ఉదయం 11నుంచి సాయంత్రం 5 గంటల వరకు వరుసగా జరిగే పెద్దశేషవాహనం, ముత్యాలపందిరి వాహనం, సర్వభూపాల వాహన సేవలకు వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కూడా తిరుమలలో రెండు వాహన సేవలకు, తిరుపతిలో ఒక వాహన సేవకు వాఖ్యానం చెప్పే అవకాశం కల్పించిన టిటిడి వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల పలువురు కవులు, రచయితలు, ఆధ్యాత్మిక సేవా సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా




**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 1)**

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముతుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం రెండు పరిసర ప్రాంతాల్లో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) ఇంటింటికి తిరిగి పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ కారణాలవల్ల గత నెలలో తీసుకొని వారికి రెండు నెలల పింఛన్ కలిపి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులు రెండు నెలలకు ఒకసారి ఇవ్వడం చాలా ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పటాన్ నాగూర్ వలి ఖాన్, నయాబ్, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లినగరం హైస్కూల్ విద్యార్థులకు సోమవారం గోల్డ్ మెడల్స్ ప్రధానోత్సవం



(షణ్ముఖ వెలుగు, కొమరోలు, ఫిబ్రవరి 1)
కొమరోలు మండలం అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు పాఠశాలలోని ప్రతిభా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పాఠ శాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 200 రోజులు పైనపాఠశాలకు హాజరైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గురుస్వామి తన స్వంత నిధులతో గోల్డ్ మెడల్స్ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారని వారు తెలిపారు. ఆ మేరకు 200 రోజులు పైన పాఠశాలకు హాజరైన విద్యార్థులకు మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనం పరీక్షలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన ఆరు నుండి 10 తరగతుల విద్యార్థులకు కూడా గోల్డ్ మెడల్స్ అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తెలిపినట్లు వారు తెలిపారు.

## కదిరి బాబురావు ఉద్యాన కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 1)
విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. కదిరి బాబురావు ఉద్యాన కళాశాల మొదటి సంవత్సరం (2024-25వ బ్యాచ్ ) విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్ డే పార్టీ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ పాత ,కొత్త విద్యార్థుల మధ్య స్నేహాబావాన్ని పెంపొందించడంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. అదేవిధంగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమబద్ధమైన జీవితం అలవాటు చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అందుకు తగ్గట్టుగా శ్రమించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్దులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, సర్పంచ్ షేక్ బుజ్జి, ఉప సర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, నున్నా నారాయణ, విద్యార్దులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాయిలర్ కోళ్ల పెంపకం పై ఉచిత అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)
నెల్లూరు నగర టౌన్ హాలు నందు శనివారం సిఈడి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాటు, బ్రాయిలర్ కోళ్ళ పెంపకం పై ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె రమేష్ నాయక్ పాల్గొని కోళ్ళ పెంపకం కొరకు వెటర్నరీ డిపార్టమెంటు తరపున సహకారం అందిస్తామని నూతనంగా కోళ్ళ ఫారాల ఏర్పాటు చేసుకొని నిరుద్యోగులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఎస్ జయచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ కోళ్ళ పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఈడి సంస్థ డైరెక్టర్ బి వెంకట్ యూనియన్ బ్యాంక్ రీజనల్ ఆఫీస్ నుండి కె మురళీకృష్ణ, ఎంఈపిఎంఏ సీఎంఎం అంకయ్య, డిఎల్‌సి నుండి ఐపీఓ శ్రీనివాస్ పాల్గొని బ్యాంక్ లోన్లు, ప్రభుత్వ సబ్సీడిల గురించి తెలియజేశారు.

# హలో మాదిగ....ఛలో యర్రగొండపాలెం

### ఫిబ్రవరి 4వ జరిగే మాదిగ మేధావుల సదస్సును జయప్రదం చేయండి

### ఫిబ్రవరి 7 జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతులు

### కార్యక్రమానికి తరలిరావాలని మాదిగ మేధావుల పిలుపు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 1)
యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగే మాదిగ మేధావుల సదస్సుకు నియోజకవర్గంలోని మాదిగ సోదరులందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మాదిగ మేధావుల ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది. శనివారం యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల, కొలుకుల, తమ్మడపల్లి గ్రామాలలోని ఎస్సీ పాలెంలోని మాదిగలను కమిటీ సభ్యులు కలిసి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్యక్రమంలోని ప్రధాన డిమాండ్లను గురించి వారికి తెలియజేశారు. ఈ సందర్భం గా గుర్రపుశాల గ్రామంలో పర్యటించి సింగా ప్రసాద్ మాదిగ, గార్లపాటి చిన్న దేవయ్య మాదిగ మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు మాదిగలు మాదిగ ఉపకులాలు అణిచివేతకు అక్రమాలకు గురవుతూ ప్రభుత్వాలు అందిస్తున్న రిజర్వేషన్ ఫలాలు పొందలేకపోతున్నాము గత 30 సంవత్సరాల నుండి మాదిగ మాదిగ ఉప కులాలు చేసే పోరాటాలకు స్పందించి భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అధ్యక్షున ఏడుగురు న్యాయమూర్తులు ధర్మసనం అనుకూలంగా తీర్పు ఇచ్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చని చెప్పడం జరిగింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును అసెంబ్లీలో బిల్లు పెట్టి వర్గీకరణకు వెంటనే అమలు చేయాలని మాదిగల మేధావుల సదస్సు తరపున డిమాండ్ చేశారు.



**రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి తీర్మానం చేయాలి :** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా తక్షణమే అమలు చేయాలి. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వేల గొంతులో కార్యక్రమానికి ఈ మాదిగ మేధావుల సదస్సు ద్వారా సంఘీభావం తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపుశాల సంఘ సెక్రటరీ గార్లపాటి చిన్న దేవయ్య మాదిగ మామిళ్ళ యేసయ్య మాదిగ, పల్లె శేషయ్య మాదిగ వైదన మరియ బాబు మాదిగ ముండ్ల తిమోతి మాదిగ గార్లపాటి మరియ బాబు మాదిగ వరపర్ల పాపయ్య మాదిగ మామిళ్ల యువరాజు మాదిగ గార్లపాటి ఆరోగ్యం మాదిగ గార్లపాటి ప్రభుదాస్ మాదిగ ముండ్ల ఏసయ్య మాదిగ గార్లపాటి ప్రభుదాస్ మాదిగ గార్లపాటి యోహాను మాదిగ ముండ్ల దయాకర్ మాదిగ మరియు ఆహ్వాన కమిటీ సభ్యులు ఉప్పలపాటి రమేష్ మాదిగ పూర్ణకంటి తిరుమలయ్య మాదిగ నరసయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)
జిల్లా పోలీస్ శాఖలో టంగుటూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న (హెచ్‌సీ.1876) పి కిరణ్ బాబు (50 సం), 01.02.2025న సుమారు ఉదయం 7.15 సమయంలో అనారోగ్య కారణంతో ఒంగోలులోని ఉపాస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. అనంతరం కిరణ్ బాబు భౌతికఖాయాన్ని ఒంగోలులోని జక్రయ్య హాస్పిటల్ దగ్గరలో ఉన్న స్వగృహం వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ పూలమాలలతో నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య కారణాల వలన మరణించడం చాలా బాధాకరమని విషయమని తన విచారణనను వ్యక్తపరిచారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని జిల్లా ఎస్పీ ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని నింపి, అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండదండలుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారికి పోలీసు డిపార్ట్‌మెంట్ తరుపున రావాల్సిన అన్ని పరిహారాలు, ప్రయోజనాలనూ సకాలంలో అందేవిధంగా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. మృత దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.







## బైకు దొంగల అరెస్టు 16 మోటార్ సైకిళ్లు స్వాధీనం

### రూరల్ సీఐ బి ప్రభాకర్ వెల్లడి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 1)
వినుకొండ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిల్ ను అపహరించిన బైక్ దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు వినుకొండ





రూరల్ సిఐ బి. ప్రభాకర్ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వనిపెంట బాల కాశిరెడ్డి, నూజెండ్ల మండలం రవ్వారం గ్రామానికి చెందిన పడిగపాటి గురువారెడ్డి బైకు దొంగతనాలకు పాల్పడుతూ వినుకొండ పరిసర ప్రాంతాల్లో 8,50,000 విలువ గల 16 మోటార్ సైకిల్ లను అపహరించినట్లు తెలిపారు. బైకుల వరుస దొంగతనాల నేపథ్యంలో వినుకొండ సర్కిల్ ప్రాంతంలో గత కొంతకాలంగా పోలీసు నిఘా ఏర్పాటు చేసి దొంగల కోసం గాలిస్తుండగా శనివారం ఉదయం నూజండ్ల గ్రామంలో బైకు దొంగలు ఉన్నారని సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో అక్కడికి వెళ్లి ముద్దాగలని పట్టుకుని విచారించడం జరిగిందన్నారు. దొంగిలించిన మోటార్ సైకిల్ మొత్తం రవ్వారం కొండ వెనక భాగంలో దాచారని ముద్దాయిల వాంగ్మూలం మేరకు 16 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు. మోటార్ సైకిల్ విలువ ఎనిమిది లక్షల 50 వేలు ఉంటుందని వివరించారు. అయినవోలు ఎస్సై బివి. కృష్ణారావు, పోలీస్ సిబ్బంది చాకచక్యంగా బైక్ దొంగలను పట్టుకున్నారని వారిని అభినందించారు.

## మిరప పంటలను పరిశీలిస్తున్న ఉద్యాన విస్తరణ అధికారి బి ధనలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 1)
మండలంలోని గుండ్లసముద్రం గ్రామాలలో ఉద్యాన విస్తరణ అధికారి బి. ధనలక్ష్మి మిరప పంటలను పరిశీలించారు. ప్రస్తుతం తామర పురుగు, తెల్ల దోమ ఉధృతి ఉండటం గమనించామన్నారు.తామర పురుగులు ఆకుల మీద, పువ్వులలో ఎక్కువ సంఖ్యలో చేరి పత్రహరితం గీకి వేయడం,రసం పీల్చడం ద్వారా కణజాలం దెబ్బతినడం వలన ఆకులు మాడిపోయినట్లు కనిపిస్తాయన్నారు .పువ్వులు గోధుమ రంగులోకి మారి రాలిపోవడం జరుగుతుందన్నారు. పిల్ల పురుగులు కాయ తయారయ్యే దశలో ఎక్కువగా లేత కాయల మీద ఆశించి రసం పిల్చడం ద్వారా కాయలు గట్టిగా, గిడసబారి ఇటుకరాయి రంగులోకి మారిపోతాయినీ వాటి నివారణకు తగు సూచనలు చేశారు.



# 52వ డివిజన్ ఇన్చార్జిని ప్రకటించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ఇన్చార్జిగా ప్రకటించడంతో సంబరాలు చేసుకున్న పార్టీ కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)
నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పెద్దఎత్తున హాజరై 52వ డివిజన్ వైసిపి కార్యకర్తలు, డివిజన్ ఇన్ చార్జ్ ఎంపికతో బాణా సంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు పార్టీ క్యాడర్. నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 52వ డివిజన్ నుంచి 200 మంది వరకు వైసిపి కార్యకర్తలు హాజరై డివిజన్ ఇన్‌చార్జ్‌ని ఎంపిక చేసుకోవడం జరిగింది. డివిజన్ ఇన్ చార్జ్‌గా మహబూబ్ బాషా పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో పాటుపలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహబూబ్ బాషా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసే మనస్తత్వం, అందరిని కలుపుకుపోయే స్వభావం ఉన్న, మహబూబ్ బాషా 52 వ డివిజన్ ఇన్ చార్జ్‌గా ఎంపిక చేశామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను డివిజన్‌లో ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ పరిష్కార దిశగాముందుకు సాగాలని చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు. డివిజన్‌లో మిగిలిన నాయకులకు కూడా జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలలో ప్రాధాన్యం కల్పిస్థామన్నారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో పనిచేసి వైయస్ఆర్సీపీ కార్యకర్తలకు అండగా ఉంటూడివిజన్ లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని మహబూబ్ బాషా తెలిపారు. తనకు అన్ని విధాల సహకరించిన డివిజన్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సిద్ధిక్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, కార్పొరేటర్లు కరీముల్లా, జయలక్ష్మి, వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్, జాహీద్ వైసిపి నాయకులు యస్థానితో పాటు 52 డివిజన్ సీనియర్ వైసిపి నాయకులు రమేష్ మాట్లాడుతూ డివిజన్‌లోని కార్యకర్తలకు అందుబాటులో ఉండి వైసిపిని బలోపేతం చేస్తామని తెలిపారు. డివిజన్ నుంచి వైసిపి నాయకులు శ్రీనివాసులు జలీల్, ముసాభాయ్, ఫయాజ్, నూరు హరున్, బివికె యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.







# శివాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 1)

మండలంలోని దేవరాజుగట్టు పంచాయతీ శివాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా శివాపురంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షునితో నిర్వహించిన కార్యక్రమం అనంతరం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు గారి నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశారు. ఉదయం 10 గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం, ఆర్ ఐ గోపి, నాయకులు మాజీ మండల కన్వీనర్ మొత్తం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జెడ్డ రవి, సర్పంచులు మెట్టు లక్ష్మి, ఆకుముల శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు అనకాల శ్రీనివాస్‌రెడ్డి, నక్క శీను, చిన్న కొండారెడ్డి, పోల రాజు, ఎల్లయ్య, సత్యం రెడ్డి, శివారెడ్డి, ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం

### దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం

### కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు శనివారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామంగా పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతిని(ఎఫ్.ఆర్.బీ.ఎం) జీరోకి చేర్చారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారన్నారు. దేశ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని ఎమ్మెల్యే దామచర్ల అన్నారు.

# ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ వ్యాధికి కిమ్స్ హాస్పిటల్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)




55 సవత్సరాలు గల మహిళా కుడి కనుగుడ్డు పక్కకి జరిగిపోయి వాపుకి గురై విపరీతంగా బాధ పడుతూ కిమ్స్ హాస్పటల్‌కి (ఓ.పి) కీ రావడం జరిగింది. ఇ.ఎన్.టి సర్జన్ డాక్టర్ కొనగళ్ల కార్తీక్ అన్నీ పరీక్షలు నిర్వహించి ఆమెకు ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ (కణితి) అను అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. మ్యూకోసీల్స్ సాధారణమైనప్పటికీ, ఇవి కన్నులోకి విస్తరించి దృష్టి కోల్పోయే ప్రమాదం చాలా అరుదుగా ఉంటుంది. ఇలాంటి వ్యాధికి మేజర్ కోతతో కుడిన సర్జరీ అవసరం కానీ డాక్టర్ కార్తీక్ అత్యాధునికమైన ఎండోస్కోపీ పరికరంతో ఎటువంటి కొత లేకుండా చికిత్స నిర్వహించారు. ఎందుకనగా ఓపెన్ సర్జరీ చేసినట్లుయితే కన్ను విడిపోయి, నరాలు తెగిపోయి కనుచూపు పోయే ప్రమాదం ఉందని డాక్టర్ పేషెంట్‌కీ తెలిపారు. పేషెంట్ అంగీకారాలతో ఈ అరుదైనా సర్జరీ డాక్టర్ కార్తీక్ సమర్ధవంతంగా నిర్వహించారు. ఇలాంటి చికిత్స మెట్రోపాలిటన్ నగరాల్లోని ఆసుపత్రుల్లో మాత్రమే చేయగలరని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీహరి రెడ్డి తెలియజేసారు. ఇలాంటి చికిత్స ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్‌లో చేసినందుకు గర్వకారణంగా ఉందనీ తేలిపారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా అయినందుకు డాక్టర్ కార్తీక్ ఆనందం వ్యక్తం చేసారు. ఈ చికిత్సకు సహకరించిన వైద్య బృందం కి అభినందనలు తెలియజేసారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇడిటి గిరినాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సిఓఓ కె అంకిరెడ్డి, సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# గత ప్రభుత్వం చేసిన రూ.1650 కోట్ల బకాయిలను చెల్లించాం మంత్రి గొట్టిపాటి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

రాష్ట్రం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన 1650 కోట్ల రూపాయలను రైస్ మిల్లర్లకు చెల్లించినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం రైతుల నుండి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా, 24 గంటల్లో వాళ్ళ డబ్బులు ఎకౌంట్లో వేయడం జరిగింది గుర్తు చేశారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రెట్టింపు మొత్తంలో పింఛన్లు ఇస్తున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. గత ప్రభుత్వం అబద్ధపు మాటలతో ఐదేళ్లు కాలయాపన చేసిందని, అందుకే ప్రజలు పదకొండు సీట్లకు పరిమితం చేసిందని రవికుమార్ తెలిపారు.



# రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ - ఒంగోలులో నూతన రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ సొసైటీ

### నూతన భవన భవనాన్ని ప్రారంభించిన మంత్రి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఒంగోలు రాంనగర్ లోని ది ప్రకాశం జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 32 మెట్రిక్ టన్నుల బ్లాక్ ధాన్యాన్ని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు చేయడం జరిగిందని, 24 గంటల్లో వారి డబ్బును వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. రైస్ మిల్లులకు విద్యుత్ బిల్లుల సమస్య ఎక్కువ అవుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్ వినియోగానికి ఏవైనా మార్గదర్శకాలు ఉన్నాయో వాటిని సిఎస్‌తో మాట్లాడి పరీక్ష పరిష్కరిస్తారని పేర్కొన్నారు. 150 హెచ్‌పీ నుండి 20 డిసిటి క్రింద తీసుకునే విధంగా ఉంటే రైస్ మిల్లర్స్ కు మేలు జరుగుతుందని తన దృష్టికి వచ్చిందని,అసోసియేషన్ సభ్యులు ఒక రిప్రజెంటేషన్ అందిస్తే దానిపై పరిష్కారానికి కృషి కృషి చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలులో ఎక్కడ రాజీ లేకుండా సమస్యలు ఉత్పన్నం కాకుండా కొనుగోలు చేస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ వల్లూరు శివప్రసాద్, ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ ఫెడరేషన్ చైర్మన్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎల్లమూరి రంగయ్య నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరా భాస్కరరావు, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యస్ సురేష్, జాయింట్ సెక్రెటరీ దుర్గారావు, జిల్లా అధ్యక్షులు రావి శ్రీనివాసరావు, కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి, కొడాలి ఉమా వెంకట సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి కొమ్మి నేని శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు దుగ్గినేని హనుమంతరావు, బాబురావు, చినబాబురావు, అద్దేపల్లి శ్రీనివాసరావు, మారుటూరి రాఘవేంద్రరావు, నీరుకట్టు నరసింహారావు, డాకా వెంకట కృష్ణారెడ్డి, అమ్మతోటి చంద్ర, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, తదితరులను సత్కరించారు.






# కేంద్ర బడ్జెట్ 2025 ప్రత్యక్ష ప్రసారం, విశ్లేషణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

డివిస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ డోలా అనంత లక్ష్మీ ఆదేశాల మేరకు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2025 ప్రత్యక్ష ప్రసారం, విశ్లేషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా బడ్జెట్‌ను వీక్షించగా, వాణిజ్య విభాగ ఇన్‌చార్జ్ పి కుసుమ కుమారి ముఖ్యాంశాలను వివరించి, పన్నుల మార్పులు, రంగాల కేటాయింపులు, ఆర్థిక విధానాల ప్రభావాన్ని విశ్లేషించారు. విద్యార్థులతో చర్చలు నిర్వహించి, బడ్జెట్ ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వాణిజ్య విభాగ అధ్యాపకులు కె రాణి, ఎం పద్మ హాజరయ్యారు. జెఎన్ సురేష్ కుమార్ సాంకేతిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆర్థిక విధానాల పై అవగాహన పెంచడంతో పాటు, వాస్తవ ప్రపంచ ఆర్థిక పరిణామాలను అర్థం చేసుకునేలా ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలతో గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారుల విచారణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరం గ్రామంలో శనివారం విచారణ చేపట్టిన గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు నాగేశ్వరి, శ్రీదేవిలు పలువురిని విచారించారు ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను గ్రామస్తులు కలిసి 2019 తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన నివేశ స్థలాల పట్టాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అంతేకాక గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి నివేశ స్థలాలు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని సంబంధిత గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి, దీంతో శనివారం మణికేశ్వరంలో పలువురిని విచారించారు. అర్హులై ఎస్ఈఎస్ సర్వేలో నమోదైన ప్రతి ఒక్కరికి నివేశ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, రఫీ, మాధ్యూస్, ఈసువలి, సుధాకర్‌రెడ్డి, విఆర్వో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# పోటీకి సై అంటున్న వైసీపీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)





ఫిబ్రవరి 3వ తేదీ జరగనున్న బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయతీ వైస్ చైర్ పర్సన్‌ల ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాన్ని కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి జగనన్న ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఫారం మీద గెలిచి, పార్టీ ఫిరాయించిన వారు తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి విధేయులుగా కొనసాగుతారో, ద్రోహులుగానే మిగిలిపోతారో తేల్చుకోవల్సిన సమయం ఆసన్నమైందన్నారు కాకాణి. ధర్మానికి, అధర్మానికి జరగనున్న ఎన్నికల్లో అధర్మం తాత్కాలికంగా విజయం సాధించినా, తుది గెలుపు మాత్రం ధర్మానిదే అని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇంఛార్జీల ఒత్తిడితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పోటీలో అభ్యర్థులను నిలబెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతుందన్నారు.

# దిగ్విజయంగా జరిగిన అర్బన్ కాలనీ పింఛన్ల కార్యక్రమం

### పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన జేడీ బాబు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 1)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల అనుసారం కంభం అర్బన్ కాలనీలో పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి సీనియర్ నాయకులు నూరుల్లా ఖాద్రి, 61వ బూత్ ఇన్‌ఛార్జి జెడి బాబు, కంభం పట్టణ ప్రచార కార్యదర్శి కాకర్ల పెద్ద పిచ్చయ్య, టిడిపి నాయకులు కేఎన్‌ఆర్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 1)

మండలంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం మండల ప్రత్యేక అధికారి డి. వరలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండలంలో కొత్తగా శాంక్షన్ అయినా 12 జీవిత భాగస్వామి పింఛన్ లను ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఇప్పటివరకు పొన్నలూరు మండలంలో మొదటి రోజు మధ్యాహ్నం కి 88.65% ,6113 పెన్షన్ లబ్ధిదారులకు కాను 5419 కి పంపిణీ చేశారు. మొత్తం సాయంత్రం కల్లా 97% పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, సర్పంచ్, ఎంపిటీసీ గంధం స్వప్న మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, మండవ మురళీమోహన్, గ్రామ కార్యదర్శి ముప్పరాజు నారాయణ, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదాము పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్‌లపై చర్యలు ప్రజలు మోసపోవద్దు

### అనుమతి ఉన్న లే అవుట్ ప్లాట్లు మాత్రమే కొనుగోలు చేయాలి

### కె బిట్రగుంట సర్వే నెంబర్ 468-3ఏ లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఫిబ్రవరి 1)

వ్యవసాయ భూమి బదిలీ అనుమతి లేకుండా నివేశన స్థలాల కోసం లెఅవుట్, ప్లాన్ ప్రాథమిక అనుమతులు పొందకుండా వేసే వాటి పై చర్యలు తప్పవని ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ హెచ్చరించింది. సమగ్ర నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన విధానం మేరకు అక్రమ లే అవుట్ లను అనుమతించేది లేదని కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం కలికవాయ బిట్రగుంట సర్వే నంబరు 468-3 ఎ లో వైస్ చైర్మన్ ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే ప్రాంతంలో వ్యవసాయ భూముల బదలాయింపు, నివేశన స్థలాల కోసం లే అవుట్, ప్లాన్ లకు ముందుగానే అనుమతులు పొందకుండా లే అవుట్‌లు వేస్తే వాటి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయ రహదారి 16కి ఆనుకుని ఉన్న భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అనుమతులు తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లు అక్రమ లే అవుట్ లు వేసి ప్రజలను మోసం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక గ్రామ పంచాయితీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇదిలా వుండగా భూమి మాది, లే అవుట్ వేసుకున్నాం, మా ఇష్టం అంటూ ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, గ్రామ పంచాయితీ కార్యదర్శి పెట్టిన బోర్డుకు అనుమతి లేకుండా లే అవుట్ వేసిన వెంచర్ నిర్వాహకులు వెను వెంటనే తొలగించారంటే హెచ్చరిక బోర్డు పెట్టిన వారికి ఇది ఒక హెచ్చరికలా చర్చ సాగుతోంది.

## జిల్లాను నిర్లక్ష్యం చేసిన బడ్జెట్ ఇది కార్పొరేట్ బడ్జెట్ తప్ప...

### పేద ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్

### కేంద్ర బడ్జెట్ పై సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కే మాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

ప్రకాశం జిల్లాకు కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు విమర్శించారు. శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో జిల్లాకు నిధులు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశారని విమర్శించారు వెనుకబడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను గుర్తించిన కూడా నిధులు కేటాయింపు లేవన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎనుకబడిన జిల్లాగా గుర్తించాలని పోరాటాలు చేస్తే ఈ మధ్యకాలంలో గుర్తించారు కానీ నిధులు కేటాయించలేదని విమర్శించారు. జిల్లాలో అన్ని రంగాలు అభివృద్ధి కావాలంటే తక్షణం జిల్లాకు పదివేల కోట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వచ్చే సవరణ బడ్జెట్లో అయినా జిల్లాకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

### భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష అభివృద్ధి పనులు పరిశీలన

### అన్నదాన సత్రంలో అందుతున్న భోజన సదుపాయాల పై భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 1)

వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వడ్డెళ్ళ రవిచంద్ర, కామినేని అశోక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.











## సామాన్య ప్రజలకు అందుబాటులో కేంద్ర బడ్జెట్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 1)

బడ్జెట్‌లో భాగంగా దేశ ప్రజలందరికీ మోడీ సర్కార్ వరాల జల్లు కురిపించిందని బిజెపి కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు. బిజెపి కనిగిరి నియోజకవర్గం పామూరు బిజెపి పార్టీ స్థానిక కార్యాలయంలో బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 11 గంటలకు లోకసభలో 2025 కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇన్‌కంట్యాక్స్ పై కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పిందన్నారు. ఆదాయపు పన్ను పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని, రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు, ఏ శ్రేణి వారికైనా రూ.4 లక్షల వరకు పన్ను మినహాయింపు కేటాయించారు. వీటిలో కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు, రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు, రూ.7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం, వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా రూ.75 వేల కొత్త మెడికల్ సీట్లు, దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు, జీవన్ మిషన్ కింద రూ.15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించామన్నారు. ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించేందుకు మరిన్ని నిధులు రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా వంద శాతం మంచినీటి కుళాయిలు,పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు, కొత్త చారిటబుల్ ట్రస్ట్‌లు, రిజిస్ట్రేషన్ టైమ్ పదేళ్లకు పెంపు, ఇన్‌కమ్‌ట్యాక్స్ శ్లాబుల్లో మార్పు, వ్యక్తిగత ఆదాయంపై రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్ ఇలా బడ్జెట్‌లో, ఆంధ్రప్రదేశ్ జీవ నాడి పోలవరంకి బడ్జెట్‌లో వ్యయం పెంచడం శుభపరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉమర్శెట్టి శ్రీను, బిజెపి నాయకులు కొప్పరపు వెంకట సుబ్బారావు, పెరమణ విజయ్ కుమార్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్లో వ్యవసాయానికి, సామాన్యులకు పెద్దపేట

### ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)



వికసిత్ భారత్ లక్ష్యంగా నేడు లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ రూ. 50,65,345 కోట్లతో 8వ సారి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర వార్షిక బడ్జెటులో వ్యవసాయానికి, మధ్యతరగతి వారికి పెద్ద పీట వేశారు.


**బడ్జెటులోని ముఖ్యాంశాలు:** వ్యవసాయం - రైతు సంక్షేమానికి రూ.1,71,437 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2.66,817 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 4.91,073 లక్షల కోట్లు, హెూమ్ శాఖకు రూ. 2.33,211 లక్షల కోట్లు, విద్య - నైపుణ్యాభివృద్ధికి రూ1.298,650 లక్షల కోట్లు, ఆరోగ్యానికి రూ. 78 వేల కోట్లు, పట్టణాభి వృద్ధికి రూ. 96,777 వేల కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 81,174 వేల కోట్లు, వాణిజ్యం - పరిశ్రమలకు రూ.65,553 వేల కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ.60,052 వేల కోట్లు, వైజ్ఞాన విభాగాలకు రూ.55 వేల కోట్లు, ఐ.టి. మరియు టెలికమ్యూనికేషన్ కు రూ. 95,298 వేల కోట్లు, మారిటైంకు రూ. 25 వేల కోట్లు తోపాటు తదితర అన్ని శాఖలకు మరియు రంగాలకు కూడా సముచితంగా కేటాయింపులు చేశారు. వ్యవసాయానికి సంబంధిం చి వ్యవసాయం ప్రోత్సహనికి పి.యం. ధన ధాన్య కృషి యోజన కొత్త పథకం, కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంపు, రైతులకు వడ్డీ రాయితీ పెంపు, అసోంలో 12.7 లక్షల టన్నుల యూరియా ప్లాంట్, బీహార్ లో నేషనల్ ఫుడ్ టెక్నోలజీ ఇన్స్టిట్యూట్ తో పాటు, కొత్త పరిశ్రమలు ఏర్పాటు దారులకు రుణ పరిమితి పెంపు, వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, దేశంలో 120 విమానాశ్రయాల ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల - సముద్ర ఉత్పత్తుల, పలు ఔషదాలపై పన్ను తొలగింపు, తగ్గింపు, 75 వేల మెడికల్ సీట్లు పెంపుదల, 120 విమానాశ్రయాల ఏర్పాటు, రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాలు, ఇతర ముఖ్యాంశాలు. విభజనతో ,గత ప్రభుత్వ అస్థవ్యస్థ చర్యలతో ఆర్థికలోటులో వున్న ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా అన్ని విషయాలో తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తూ భారత ప్రధాని మోదీకి , కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రాన్ని దివాలా తీయించారు.... తిరిగి మా ప్రభుత్వంపై విమర్శలా

### - వైసీపీ నాయకుల పై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫైర్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 1)


రాష్ట్రాన్ని దివాలా తీయించి, పైగా మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అంటూ వైసీపీ నాయకులపై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫైర్ అయ్యారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 10వ వార్డులో పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటింటికి వెడలి పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే ఉదయాన్నే పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టిన గత వైసిపి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై బురద చల్లటం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత వైసిపి ప్రభుత్వం అన్ని విధాల సర్వనాశనం చేసిందని అయినా దేనికి వెరవకుండా తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కిస్తున్న పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ బాబు ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయానికే సంక్షేమ పెన్షన్లను పెన్షన్ దారుల ఇంటి వద్దనే ఇప్పిస్తున్నారని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీ తమ జీతాలు ఎకౌంట్లో పడుతున్నాయని ఇది ప్రజలు గమనించాలి అన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా కూడా రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి పనులను పరుగులెత్తిస్తున్నారని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.అధికారం కోల్పోయిన ఏడు నెలలకే వైసీపీ నాయకులు ఓర్వలేక తెలుగుదేశం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, శనివారం వైసీపీ నాయకులు ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆందోళనలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని గత వైసిపి ప్రభుత్వం లోనే రీయంబర్స్మెంట్ ను విద్యార్థులకు అందకుండా వారి ఉసురు పోసుకున్నారని, కానీ ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేయటం ఏమిటని అన్నారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.





## బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొండారెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

వెనుకబడిన ప్రకాశం జిల్లాగా గుర్తించినప్పటికి కేంద్రబడ్జెట్ లో నిధులు కేటాయించక పోవడం అన్యాయం. కనిగిరి నిమ్జ్, దొనంద పారిశ్రామిక కారిడార్,ఒంగోలు ఏయిర్పోర్టు,జిల్లాలోని రైల్వే లైన్ ల నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా ఇవ్వలేదన్నారు. ఆంధ్రాకి ఇచ్చిన హామీల అమలుకు తగిన నిధులు ఇవ్వలేదు. అంకెల గారడీ,ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప అభివృద్ధి వూసేలేని బడ్జెట్ గా వున్నది.కూటమి ప్రభుత్వం తన పలుకుబడికి తగ్గట్లుగా నిధులు రాబట్ట లేక పోయిందని కొండారెడ్డి విమర్శించారు.

# దేవాలయాల ఈవోగా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 1)



శ్రీ పృద్దులగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, పొదిలి శ్రీ పార్వతీ సమేత నిర్మామహేశ్వర దేవస్థానం కార్యనిర్వాక అధికారిగా నర్రా నారాయణరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేస్తున్న ఈవో లీలా కృష్ణ సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. తొలుత స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు శాలువా కప్పి సాదర స్వాగతం పలికారు. మరో 20 రోజుల్లో మహాశివరాత్రి పర్వదిన ఏర్పాట్లు ప్రారంభం కానున్న సందర్భంగా నూతనంగా ఈవో బాధ్యతలు స్వీకరించడంతో ఉత్సవాల ఏర్పాటుకు మార్గం సుగమం కానుందని స్థానికులు చెబుతున్నారు. అదే విధంగా త్వరలోనే నూతన ఆలయ ధర్మకర్తల మండలి కూడా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది. ఈఓ నారాయణరెడ్డి షణ్ముఖ వెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ త్వరలో జరగబోయే శివరాత్రి వేడుకలకు అధికారులు, గ్రామ ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. పండుగను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.







# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ హర్షణీయం

## నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 1)



మార్కాపురం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశవ్యాప్తంగా వరుసగా ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చే విధంగా ఉందని మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైనటువంటి గ్రామాల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో దేశంలోని గ్రామాలు పట్టణాలు నగరాలు అభివృద్ధి చెందే విధంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ నందు గరీబ్ యూత్ అన్నదాత నారీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. సబ్ కాసాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చాంసినీయంగా మారాయని చెప్పారు. భారత్ అధిక వృద్ధి సాధిస్తున్న దేశంగా నిలిచిందని అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ గద్దెనెక్కిన తరువాత దేశం ముందుకు వెళ్లే దిశగా అన్ని విధాల కృషి చేస్తుందని మళ్లీమళ్లీ మనం భారతీయ జనతా పార్టీ నే గద్దెనెక్కించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్, తదితర నాయకులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు.

# కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన సౌత్ మోపూరు గ్రామస్తులు

## ప్రతి ఇంట్లో ఆత్మీయత, ఆప్యాయత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)

నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో 21వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభమైంది. సౌత్ మోపూరు గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కి బ్రహ్మరథం పట్టారు ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు.

# గోకనకొండ క్వారీని మూసివేయండి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 1)

మండలంలోని గోకనకొండ గ్రామం వద్దగల స్వస్తిక్ ఎక్స్పోర్ట్స్ గ్రానైట్ క్వారీని వెంటనే మూసివేసి ప్రజలకు, మూగజీవాల ప్రాణాలకు రక్షణ కల్పించాలని జయపురం గ్రామ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీవాసులు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకి రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. చీఫ్ విప్ ఆదేశాల మేరకు మైనింగ్ ఏడి నాగిని శనివారం క్వారీని సందర్శించి విచారణ చేపట్టారు. క్వారీలో అక్రమ బ్లాస్టింగ్ చేయడం వలన కాలనీపై బ్లాస్టింగ్ రాళ్లు పడుతున్నాయని, నివాస గృహాల గోడలు, ఇల్లు పగిలి బీటలు వారుతున్నాయని, 200 అడుగులకు పైగా క్వారీ లోతు తీయడం వలన నీరు నిలిచి, హాలో తేనె గుంతల్లో మూగజీవాలు పడి చనిపోతున్నాయని, ప్రధాన రోడ్డుకు పక్కనే క్వారీ ఉండడంతో ప్రజలు భయాందోళన మధ్య రాకపోకలు సాగిస్తున్నారని, క్వారీ వైపు వెళ్లిన చిన్న పిల్లలు కాలుజారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని, కాలనీకి 50 మీటర్ల దూరంలో క్వారీ ఉండడం, బ్లాస్టింగ్ ల వల్ల ధ్వనితో ప్రజలు ఎవరు ఇబ్బందులు పడుతున్నారని ఏడి వద్ద ప్రజలు వాపోయారు. స్పందించిన ఏడి నాగిని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలో పర్యటించి ప్రజల అడిగి తెలుసుకున్నారు. వారి ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు ప్రమాదాల పట్ల జరిగిన నష్టాన్ని ప్రజలు వివరించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన గ్రానైట్ క్వారీని వెంటనే మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, ఇబ్బందులు, అభ్యంతరాలను రిపోర్టు ద్వారా పై అధికారులకు తెలియజేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడి తెలిపారు.









# మెషీన్ లెర్నింగ్, దాని ప్రాధాన్యత అనే అంశంపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫిబ్రవరి 1, 2025న కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "మెషీన్ లెర్నింగ్, దాని ప్రాధాన్యత" అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నుండి కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ జె హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ డీ అనంత లక్ష్మి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి యు. సరళ, బోధనా సిబ్బంది వై సుష్మ, ఎం హేమ, వై పావని, జే.ఎన్ సురేష్ కుమార్ పాల్గొన్నారు. మొదటి, రెండో సంవత్సర బీఎస్సీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై, మెషీన్ లెర్నింగ్ గురించి అవగాహన పొందారు. డాక్టర్ హనుమంతరావు మెషీన్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత, దాని విస్తృత ప్రయోజనాలు, పరిశ్రమలో దాని ప్రయోగం, భవిష్యత్తులో విద్యార్థులకు అందించే అవకాశాలు వంటి అంశాలపై విశదీకరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ప్రాక్టికల్ అప్లికేషన్ల గురించి వివరంగా చర్చించారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి అందజేత

## కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)

శనివారం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య వారి విజ్ఞపి మేరకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ డీసీసీబీ వారు రూపొందించిన స్టడీ మెటీరియల్ , పరీక్ష సామాగ్రిని మండవ మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అందచేశారు. ఈ సందర్భంగా మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ ఉలిచి పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2025 పబ్లిక్ పరీక్షలలో 500పైన మార్కులు ఎంత మంది విద్యార్థులు సాధిస్తే ఒక్కరికి 25వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి నిధులు ఇస్తానని, పాఠశాల అభివృద్ధికి ఎప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొగాకు ఉత్పత్తి దారులు సమాఖ్య మాజీ అధ్యక్షులు చుంచు శేషయ్య, దుగ్గినేని వెంకటరావు, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, పిల్లట్ల సుధాకర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, చుంచు సింగయ్య, ఎర్రంనేని వెంకట శేషయ్య, ఎర్రంనేని నరసింహారావు, చుంచు వాసుబాబు, నన్నపనేని వెంకటరావు, బోయిడి ఆంజనేయులు, మండవ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీలో చేరామన్న నేతలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 1)

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5వ వార్డు బృందావనం కాలనీకి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు దాసరి మాలకొండయ్య, గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీ అగ్రహారం నుంచి పులి మహేంద్ర, పులి నారాయణ పులి మన్మధరావు, పులి హరిచంద్ర ప్రసాద్, పులి మనో పులి మాలకొండయ్య, గంధం మాలకొండయ్య మరియు కొండారెడ్డి పాలెం గ్రామానికి హరికృష్ణ కుటుంబాల వారు వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 15 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సుమిచిత స్థానం ఉంటుందని, పాత కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని,






కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు మేమంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, చనమాల శ్రీధర్ పులి నాగరాజు, శ్యామ్, శీను, ఏపూరి కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 1)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాపు కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు రుణాలు మంజూరు నిమిత్తం ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు. పొదిలి నగర పంచాయితీ పరిధిలో గల నిరుదోగ్య యువతి, యువకులకు తెలుపుట ఏమనగా స్వయం ఉపాధి యూనిట్లు, జనరిక్ మందుల దుకాణాలకు సబ్సిడితో కూడిన లోన్లు పొదిలి నగర పంచాయితీకి 2 యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి 01.02.2025 నుండి 06.02.2025 వరకు ధరఖాస్తులను సచివాలయాల ద్వారా కానీ, ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అప్లయి చేసుకోవాలని కోరారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## పేకాట శిబిరం పై పోలీసులు దాడి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 1)
మండలంలోని కాకర్ల గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందటంతో ఎస్ఐ రమేష్ బాబు పోలీస్ సిబ్బందితో కలిసి వారిపై ఆకస్మికంగా దాడి చేసి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వరివద్ద నుండి రూ.10,840ల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్టానికి ఒరిగింది ఏమి లేదు

రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో కూటమి వైఫల్యం
తిరుపతి ఎంపీ గురుమూర్తి



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఫిబ్రవరి 1)
ప్రస్తుత బడ్జెట్లో రాష్టానికి నిధులు రాబట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందినదని తిరుపతి ఎంపీ గురుమూర్తి అన్నారు. కూటమి ఎంపీల బలంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తుంది అని గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపోయిందని బీహార్ రాష్ట్రానికి కేటాయించిన మేర కూడా రాష్టానికి నిధులు సాదించ లేక పోయిందని ఎద్దేవా చేసారు. ఈ బడ్జెట్ ద్వారా మన రాష్టానికి ఒరిగిందేమి లేదని పెదవి విరిచారు. కానీ బీహార్ విషయానికి వస్తే బీహార్లోని గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు, పాట్నా విమానాశ్రయం బిహ్తాలోని బ్రౌన్ఫీల్డ్ విమానాశ్రయ విస్తరణ, పశ్చిమ కోషి నీటిపారుదల ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం, బీహార్లోని రైతులకు ప్రయోజనం చేకూర్చే మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ను పెంచడానికి మఖనా బోర్డు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ను ప్రోత్సహించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచుతూ ఉపాధి కలిపించడానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు వంటి వాటి కోసం నిధుల కోసం కేటాయింపు జరిగిందని ఎంపీ గురుమూర్తి అన్నారు. మొత్తానికి రాష్టానికి రిక్త హస్తం అని ఆయన అన్నారు.

## దామచర్ల సుబ్బారావు మృతికి టీడీపీ నాయకుల సంతాపం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 1)
ఉలవపాడు మండలం,ఆత్మకూరు గ్రామం,తెలుగుదేశం పార్టీ సీనియర్ మహానాయకుడు, మృధు స్వభావి, స్నేహశీలి, నిగర్వి, పెద్దాయన దామచర్ల సుబ్బారావు శనివారం అకాల మరణం చెందారు. ఆయనకి తెలుగుదేశంపార్టీ తరపున సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు.

## 21వ డివిజన్లో పెన్షన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 1)
రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు 21వ డివిజన్ లో పెన్షన్ దారులకు సచివాలయ అడ్మిన్ శ్రీనివాస్ తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన 21వ డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు, మాట్లాడుతూ నెల పూర్తిగా గాని పెన్షన్ దారులకు ఇబ్బంది లేకుండా టైం కి పెన్షన్ అందజేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు, ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది, డివిజన్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిని ఘనంగా సన్మానించిన కంభం మండల మైనార్టీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 1)
గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం యడవల్లిలో లెదర్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, లీడ్ క్యాబ్ అధ్యక్షుడు మాణిక్యరావుని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కంభం మండల ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా), ఎన్ఆర్ఐ సంఘం అధ్యక్షులు సయ్యద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ నూరుల్లా ఖాద్రి, ఖాదర్ (చమన్), మైనార్టీ నాయకులు, 60వ బూత్ కన్వీనర్ జెడి బాబు, పటాన్ నాగూర్ వలి ఖాన్, ఇర్ఫాన్, ఫయాజ్, మైనార్టీ నాయకులు నబి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రులు

మహాశివరాత్రి ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షించిన ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్
మంత్రులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)
శ్రీ కాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారిని శనివారం రాష్ట్ర మంత్రులైనటువంటి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆలయానికి చేరుకొని స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రుల రాకతో మంత్రులకు ఆలయ అర్చకులు ఆలయ కార్య నిర్వహణ అధికారి మంత్రులకు స్వాగతం పలికారు. పూజలు అనంతరం వారికి దత్తాత్రేయ స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలుకుగా ఆలయ ఈవో శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉచిత అన్నదాన భోజనశాల నందు భక్తులకు మంత్రులు అన్నం వడ్డించారు ఏర్పాట్లపై భక్తుల్ని ఆరా తీశారు ఈ సందర్భంగా భక్తులు సమాధానం ఇస్తూ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. మహాశివరాత్రి సందర్భంగా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు డిసైన్ నిర్దేశం చేశారు.

## వినుకొండలో నేడు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమావేశం




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 1)
కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్తో ఆదివారం వినుకొండలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు తెలిపారు. ఆలపాటి విజయం కాంక్షిస్తూ సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పంచుమర్తి భూపతిరావు కోరారు. ఈ మేరకు శనివారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఒక్కో పోలింగ్ కేంద్రాలో ఇద్దరు చొప్పున 28మంది ఏజెంట్లను నియమించినట్లు తెలిపారు. అదే విషయంపై నాయకులతో చర్చించామన్నారు. ఈ నెల 7న ఉదయం 11 గంటలకు గుంటూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు చేయనున్నారని వెల్లడించారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 1)
మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం, చెన్నుపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ను జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రికార్డులు, హాజరు రిజిస్టర్స్, రికార్డ్ రూములను, పరిశీలించి రికార్డు రూములలో రాక్స్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అనుమోలు సాంబయ్య జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి తో మాట్లాడుతూ మండల పరిషత్లో అంతర్గత రోడ్లు జడ్పీ ఫండ్స్ నుంచి మంజూరు చేయాలని , వర్షం వచ్చినప్పుడు నీరు నిలుస్తుందని, పొలాలకు , కాలేజీకి వెళ్లే దారికి రోడ్లు వేయాలని ఆయన కోరడం జరిగింది. సి పి డబ్ల్యూ ఎస్ పథకం వాటర్ ట్యాంక్ అగ్రహారంలో పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ బాల శంకర్, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత పంచాయతీ కార్యదర్శి లు, ఏ ఈ, ఏపీవో, అనుమోలు సుధాకర్ ,మండల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 1)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఉన్నారు.

## ఫిబ్రవరి 5న జరిగే వైసీపీ "ఫీజు పోరు" కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్ఛార్జి, ఫిబ్రవరి 1)
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. వైసీపీ సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారి భవిష్యత్తుని అంధకారమయం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా జగన్ మోహన్రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5న ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఈ నిరసన పోరును నిర్వహించబోతు న్నామన్నారు. ప్రకాశంజిల్లా ఒంగోలులో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శాంతియుత ర్యాలీగా వెళ్లి కలెక్టర్కు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఫిబ్రవరి 5న వైసీపీ 'ఫీజు పోరు" కార్యక్రమం

పోస్టర్ను హైదరాబాద్లో ఆవిష్కరించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 1)
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారి భవిష్యత్తుని అంధకారమయం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5న ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఈ నిరసన పోరును నిర్వహించబోతు న్నామన్నారు. ప్రకాశంజిల్లా ఒంగోలులో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శాంతియుత ర్యాలీగా వెళ్లి కలెక్టర్కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించబోతున్నామని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు.





## ఐటీ క్లబ్ టీ షాప్ నందు జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్స్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 1)
పొదిలి శివాలయం ఎదురుగా ఉన్న ఐటీ క్లబ్ టీ షాప్ నందు జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్స్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మోరబోయిన శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, సామి రాజా, యాసీన్, వైస్ ప్రెసిడెంట్ జిలాని, తెలుగుదేశంపార్టీ నాయకులు యూత్ పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ.15,000 రూపాయలు, రెండవ బహుమతిగా రూ.10,000లు మూడవ బహుమతి రూ.7,000లుగా గెలుపొందిన విజేతలకు ఇవ్వడం జరుగుతుంది.



